క్లుప్తంగా

'ప్రోటోకాల్‌ పాటించలేదని జెడ్పీటీసీ ఆగ్రహం'

ఆసిఫాబాద్‌: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన దశాబ్ది వేడుకల్లో అధికారులు ప్రోటోకాల్‌ పాటించలేదని జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను వేదికపైకి ఆహ్వానించకపోవడాన్ని నిరసిస్తూ వీఐపీ గ్యాలరీ నుంచి ప్రెస్‌ గ్యాలరీకి వచ్చి కూర్చున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ కనక యాదవరావు, ఎంపీపీ అరిగెల మల్లికార్జున్‌, సింగిల్‌విండో చైర్మన్‌ అలిబిన్‌ అహ్మద్‌, గుండి ఎంపీటీసీ గాదెవేణి మల్లేశ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లుగా తమను వేదిక పైకి ఆహ్వానించి, ఈసారి అధికారులు ప్రోటోకాల్‌ విస్మరించారన్నారు. ప్రోటోకాల్‌ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు.

5 నుంచి 'టాస్క్‌' శిక్షణ

ఆసిఫాబాద్‌రూరల్‌: తెలంగాణ అకాడమీ ఫర్‌ స్కిల్‌ అండ్‌ నాలెడ్జ్‌(టాస్క్‌) ఆధ్వర్యంలో ఈ నెల 5 నుంచి ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు అదనపు కలెక్టర్‌ చాహత్‌ బాజ్‌పాయ్‌ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని కమ్యూనికేషన్‌ స్కిల్‌ శిక్షణ టాస్క్‌ కేంద్రంలో ఈ నెల 5 నుంచి వారం రోజులపాటు శిక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 79938 59595 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

'బడిబాట' విజయవంతం చేయాలి

కెరమెరి: నేటి నుంచి 17వ తేదీ వరకు కొనసాగే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈవో కుడ్మెత సుధాకర్‌, ఎంఎస్‌వో ఆడే ప్రకాశ్‌ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. హెచ్‌ఎంలు ప్రతీరోజు ఉదయం 7:30 గంటల నుంచి 11 గంటల వరకు ఎస్‌ఎంసీ సభ్యులతో కలిసి ఇంటింటా సర్వే నిర్వహించాలన్నారు.

'కట్ట మైసమ్మకు పూజలు చేయాలి'

కెరమెరి: కట్ట మైసమ్మ, చెరువు నీటికి పూజలు చేయాలని ఎంపీడీవో సత్యనారాయణగౌడ్‌ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8న నిర్వహించనున్న ఊరూరా చెరువుల సంబరాలు సందర్భంగా శుక్రవారం కల్లెగాం ప్రాజెక్టును పరిశీలించారు. చెరువుల పండుగకు గ్రామం నుంచి డప్పులు, బోనాలు, బతుకమ్మలతో ఊరేగింపుగా తరలిరావాలన్నారు. ఎంపీవో సుదర్శన్‌, సర్పంచ్‌ గుణవంత్‌రావు, సెక్రటరీ ఈశ్వర్‌ తదితరులు ఉన్నారు.

వరిగడ్డి దగ్ధం

కాగజ్‌నగర్‌రూరల్‌: మండలంలోని నజ్రూల్‌నగర్‌ విలేజ్‌ నెం.11 నుంచి అందవెల్లి గ్రామానికి ట్రాక్టర్‌లో తరలిస్తున్న వరిగడ్డి ప్రమాదవశాత్తూ దగ్ధమైంది. విద్యుత్‌ వైర్లు తగలడంతో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఫైర్‌ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేశారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఆసిఫాబాద్‌అర్బన్‌: రాష్ట్ర వ్యాప్తంగా ధూపదీప నైవేద్యం పథకం కింద ఆలయాల్లో అర్చకులుగా పని చేస్తున్న వారి వేతనాన్ని రూ.10వేలకు పెంచుతూ సీఎం కేసీఆర్‌ నిర్ణయం తీసుకోవడంతో శుక్రవారం జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ కేశవనాథ స్వామి ఆలయం ఆవరణలో భార్గవ అర్చక సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవాదాయశాఖ ఈవో వేణుగోపాల్‌ హాజరయ్యారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఒజ్జల శిరీష్‌ శర్మ, అర్చకులు అభయ్‌కుమార్‌, ఒజ్జల నరేష్‌శర్మ, సత్యనారాయణ, తిరుపతిచారి, విజయ్‌కుమార్‌, ఉపేందర్‌, రాంచందర్‌, అనంత్‌, మురళీధర్‌, తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్‌(టి) ఎస్సైకి పురస్కారం

సిర్పూర్‌(టి): జిల్లాలో ఉత్తమ సేవలందించిన పోలీసులకు అందించిన పురస్కారాన్ని ఎస్సై దీకొండ రమేశ్‌ అందుకున్నారు. శుక్రవారం తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సురేష్‌కుమార్‌ ఆయనకు ప్రశంసా పత్రం అందజేశారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

కెరమెరి: మండలంలోని చందూగూడ గ్రామంలో శుక్రవారం ఎంపీపీ పెందోర్‌ మోతిరాం సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లో, వాడవాడల్లో రోడ్డు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో రోడ్లు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ భైనాబాయి, ఉపసర్పంచ్‌ నిసార్‌అహ్మద్‌, ఝరి, సాంగ్వి సర్పంచ్‌లు న్యానేశ్వర్‌, జగన్నాథ్‌రావు ఉన్నారు.

'జర్నలిస్టులపై వివక్ష తగదు'

ఆసిఫాబాద్‌అర్బన్‌: జిల్లాలోని జర్నలిస్టులపై వివక్ష తగదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్‌ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజే –ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌ రహమాన్‌ మండిపడ్డారు. శుక్రవారం అమరవీరుల స్థూపం వద్ద యూనియన్‌ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్న డిమాండ్‌తో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు.



కాగజ్‌నగర్‌టౌన్‌: జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



ఆసిఫాబాద్‌అర్బన్‌: వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జెడ్పీ చైర్‌పర్సన్‌ కోవ లక్ష్మి



కాగజ్‌నగర్‌రూరల్‌: వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ వైస్‌చైర్మన్‌ కృష్ణారావు

దశాబ్ది సంబురాలు



రెబ్బెన: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ సౌందర్య

కాగజ్‌నగర్‌ పట్టణంలో..

కాగజ్‌నగర్‌టౌన్‌: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాగజ్‌నగర్‌ పట్టణంలో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్‌ఆర్‌వో కాలనీ, తెలంగాణ తల్లి చౌరస్తాలో సిర్పూర్‌ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరులకు నివాళులర్పించారు. మున్సిపల్‌ కార్యాలయంలో చైర్మన్‌ సద్దాం హుస్సేన్‌, బీజేపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్‌ శ్రీనివాస్‌, ప్రజాకార్యాలయంలో బీజేపీ నేత, మాజీ కౌన్సిలర్‌ ఈర్ల విశ్వేశ్వర్‌లు జాతీయ జెండా ఆవిష్కరించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ సీనియర్‌ సిటిజన్స్‌ అసోసియేషన్‌ ప్రతినిధులు మార్తా సత్యనారాయణ, జయదేవ్‌ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కాగజ్‌నగర్‌ డివిజన్‌ కార్యాలయంలో ప్లాంటేషన్‌ మేనేజర్‌ గోగు సురేష్‌ కుమార్‌, ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు వేడుకల్లో పాల్గొన్నారు. రాజీవ్‌ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్‌ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కొర్లకృష్ణారెడ్డి, మున్సిపల్‌ మాజీ చైర్మన్‌ దస్తగిర్‌ కాంగ్రెస్‌ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం జరిపారు.



కాగజ్‌నగర్‌టౌన్‌: అమరులకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

జిల్లాకేంద్రంలో..

ఆసిఫాబాద్‌అర్బన్‌: తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో చైర్మన్‌ కనకయాదవ్‌, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో శశికళ, ఎంపీపీ మల్లిఖార్జున్‌, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో అధ్యక్షుడు కర్ణాగౌడ్‌, కోర్టు ఆవరణలో న్యాయమూర్తి రమేష్‌, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఉపేందర్‌, కేశవనాథస్వామి ఆలయంలో ఈవో వేణుగోపాల్‌, ఆర్టీసీ బస్టాండ్‌ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జెడ్పీటీసీ నాగేశ్వర్‌రావ్‌, జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్‌ కోవ లక్ష్మిలు పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు.



కెరమెరి: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మోతిరాం

కెరమెరి: మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్‌ జమీర్‌, ఎంపీపీ పెందోర్‌ మోతిరాం, ఎస్సై వెంకటేశ్‌, అటవీ అధికారి మజరొద్దీన్‌లు తమ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. బీఆర్‌ఎస్‌ కార్యాలయంలో రాథోడ్‌ ఉత్తం నాయక్‌, ఐకేపీలో జగదీశ్వర్‌, పీఏసీఎస్‌లో చైర్మన్‌ శంకర్‌, ఎంఆర్సీలో సీసీవో మహేందర్‌, పీహెచ్‌సీలో డాక్టర్‌ వెంకటేశ్‌, కెరమెరి, గోయగాం ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎం ప్రకాశ్‌, రమేశ్‌లు పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ దుర్పతబాయి, వైస్‌ఎంపీపీ అబ్దుల్‌ కలాం, ఎంపీడీవో సత్యనారాయణగౌడ్‌, ఎంపీవో సుదర్శన్‌ పాల్గొన్నారు. జోడేఘాట్‌లో పోరుగ్రామాల అధ్యక్షుడు పెందోర్‌ రాజేశ్వర్‌ కుమురం భీం విగ్రహానికి నివాళులర్పించారు.

ఆసిఫాబాద్‌ మండలంలో..

ఆసిఫాబాద్‌రూరల్‌: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండా ఎగురవేశారు. పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, గ్రామాల్లో బీఆర్‌ఎస్‌ గ్రామ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు అన్నారావు, వినోద్‌, రమేశ్‌, రాందాస్‌, పోచ్చయ్య, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

దహెగాంలో..

దహెగాం: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కంబగాని సులోచన జాతీయ జెండా ఎగురవేశారు. స్థానిక తహసీల్దార్‌ కార్యాలయంలో తహసీల్దార్‌ ప్రహ్లాద్‌, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సనత్‌కుమార్‌, గ్రామ పంచాయతీలో సర్పంచులు పుప్పాల లక్ష్మి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో వంశీక్రిష్ణ, సబ్‌స్టేషన్‌ ఏఈ రవీందర్‌, జూనియర్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ అమరేందర్‌, సహకార సంఘంలో చైర్మన్‌ కొంగ్ర తిరుపతిగౌడ్‌, రైతు వేదికలో ఏఈవో శోభన్‌, బీజేపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు రాపర్తి ధనుంజయ్‌, ఐకేపీ కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు గద్దల అనసూర్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి స్పందన, కేజీబీవీలో ఎస్‌వో రమాదేవి, అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచులు జాతీయ జెండా ఎగుర వేశారు.

కాగజ్‌నగర్‌ మండలంలో..

కాగజ్‌నగర్‌రూరల్‌: తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పీ వైస్‌చైర్మన్‌ కోనేరు కృష్ణారావు జాతీయ జెండా ఎగురవేశారు. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ చీపురుశెట్టి శంకర్‌, వైస్‌ఎంపీపీ స్వదేశ్‌శర్మ, ఎంపీటీసీలు కుమార్‌, నజ్రూల్‌నగర్‌ ఎంపీటీసీ అమిత్‌దాస్‌ పాల్గొన్నారు. రూరల్‌ పోలీస్‌స్టేషన్‌లో సీఐ నాగరాజు, జంబుగ విద్యుత్‌ సబ్‌స్టేషన్‌లో ఏఈ జగన్మోహన్‌, ఈజ్‌గాం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై జగదీశ్‌తో పాటు ఆయా గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాలు ఆవిష్కరించారు.

పెంచికల్‌పేట్‌లో..

పెంచికల్‌పేట్‌: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో తెలంగాణ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్‌ కార్యాలయంలో ఎంపీపీ జాజిమొగ్గ సుజాత జాతీయ జెండా ఎగురవేశారు. జెడ్పీటీసీ సరిత, తహసీల్దార్‌ సరిత, ఎంపీడీవో గంగా సింగ్‌, ఎస్సై విజయ్‌ కుమార్‌, సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్‌: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రైతువేదిక వద్ద రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు కొంగ్ర జగ్గాగౌడ్‌, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రోజారమణి, పోలీసు స్టేషన్‌లో ఎస్సై వెంకటేష్‌, తహసీల్దార్‌ కార్యాలయంలో తహసీల్దార్‌ శ్రీపాల్‌ రెడ్డి, సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్‌ ఓంప్రకాష్‌, గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్‌ శారద, ఆయా కార్యాలయాల్లో అధికారులు, జెండాలు ఆవిష్కరించారు.

రెబ్బెనలో..

రెబ్బెన: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, తహసీల్దార్‌ మల్లికార్జున్‌, పీఏసీఎస్‌ చైర్మన్‌ సంజీవ్‌కుమార్‌, సీఐ అల్లం నరేందర్‌, ఎస్సై భూమేశ్‌, జూనియర్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ నైతం శంకర్‌, ఏఈ ఇమ్రాన్‌, జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం మేడి చరణ్‌దాస్‌, ఏఐటీయూసీ కార్యాలయంలో బ్రాంచి కార్యదర్శి ఎస్‌.తిరుపతి, టీబీజీకేఎస్‌ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాస్‌రావులు వేడుకల్లో పాల్గొన్నారు. తహసీల్దార్‌ కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన తెలంగాణ అమరవీరుడు వేణుకుమార్‌ గౌడ్‌ తండ్రి ప్రభాకర్‌ గౌడ్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. డీటీ వరలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాస్‌, ఎంపీవో అంజద్‌పాషా, ఎంపీటీసీలు పాల్గొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిందని ఏఐఎస్‌ఎఫ్‌ మండల కార్యదర్శి బాలునాయక్‌ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొని అక్రమ కేసులు ఎదుర్కొని జైలు జీవితం గడిపిన సీపీఐ మండల కార్యదర్శి దుర్గం రవీందర్‌, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్‌లను శుక్రవారం గోలేటిలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. నాయకులు శ్రీకాంత్‌, లక్ష్మి, రాజ్‌కుమార్‌, రాకేష్‌, రవీందర్‌ తదితరులు పాల్గొన్నారు.

కౌటాలలో..

కౌటాల: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, పార్టీ కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. వేడుకల్లో బీజేపీ నాయకుడు పాల్వాయి హరీశ్‌బాబు, సర్పంచ్‌ వొజ్జల మౌనిశ్‌, ఎంఈవో సోమయ్య, కౌటాల వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్‌ మాంతయ్య, వైద్యాధికారి నవత, ఏవో రాజేశ్‌, ఎంపీపీ బసార్‌కర్‌ విశ్వనాథ్‌, తహసీల్దార్‌ సాయన్న, జెడ్పీటీసీ డొంగ్రే అనూష, ఎంపీడీవో నస్రుల్లా ఖాన్‌, ఎంపీటీసీ బొమ్మకంటి మనీష్‌, సీఈవో రాజేశ్‌, ఎంపీవో పూర్ణిమ, ఏపీఎం వెంకటరమణ, సర్పంచులు రేణుక, దామోదర్‌, సునంద, రమేశ్‌, శ్రీనివాస్‌, శంకరమ్మ, బీజేపీ నాయకులు మల్లయ్య, ఉమా మహేష్‌, మృత్యుంజయ్‌ కవిరాజ్‌, విజయ్‌, చందు, సత్తయ్య, రవీందర్‌ పాల్గొన్నారు.

సిర్పూర్‌ (టి)లో..

సిర్పూర్‌(టి): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు.



దహెగాం: వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ సులోచన



ఆసిఫాబాద్‌రూరల్‌: జెండా ఎగురవేస్తున్న నాయకులు



ఆసిఫాబాద్‌అర్బన్‌: జెడ్పీ కార్యాలయంలో..



పెంచికల్‌పేట్‌: ఎంపీడీవో కార్యాలయంలో..



ఆసిఫాబాద్‌అర్బన్‌: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..



కౌటాల: బీజేపీ కార్యాలయం వద్ద..



కాగజ్‌నగర్‌టౌన్‌: వేడుకల్లో పాల్గొన్న శ్రీనివాస్‌



భీం సమాధి వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



బెజ్జూర్‌: రైతువేదికలో..

నిరుపేద కుటుంబానికి అండగా వినోద్‌ దంపతులు

రెబ్బెన: నిరుపేద కుటుంబానికి చెందిన యువతి వివాహానికి బట్టలు, భోజనాలకు అవసరమయ్యే నిత్యావసర సరుకులు, పెళ్లి కూతురికి పట్టు వస్త్రాలు, వంట సామగ్రి అందజేసి వినోద్‌ యువసేన చారిటబుల్‌ ట్రస్ట్‌ వ్యవస్థాపకులు దేవార వినోద్‌–వీణ దంపతులు అండగా నిలిచిరు. ఇందిరానగర్‌ గ్రామానికి చెందిన వికలాంగ దంపతులు దుర్గం సుగుణ –జిమ్మాజీల కూతురు మన్వితకు ఈనెల 8న వివాహం నిశ్చయించారు. కూతురుకు పెళ్లి చేసే ఆర్థిక స్థోమత వారికి లేక సాయం చేయాలని దేవార వినోద్‌ యువసేన వ్యవస్థాపకులు దేవార వినోద్‌ను ఆశ్రయించారు. దీంతో దేవార వినోద్‌ –వీణ దంపతులు చారిటబుల్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో మన్విత వివాహానికి అవసరమయ్యే సామగ్రి అందజేశారు.



సాయం అందజేస్తున్న వినోద్‌ -వీణ దంపతులు

ఐకేపీ వీవోఏల కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

ఆసిఫాబాద్‌అర్బన్‌: జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఐకేపీ వీవోఏల నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రాజేందర్‌, అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్‌, ప్రధాన కార్యదర్శిగా జ్యోతి, కోశాధికారిగా సునీత, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్‌, రోజా, భగవంత్‌రావ్‌, సంతోష్‌, సహాయ కార్యదర్శులుగా ఆనంద్‌, నారాయణ, భరత్‌, రమ, దత్తు, సభ్యులుగా రవీందర్‌, సకారాం, శ్రీనివాస్‌, సతీశ్‌, విజయ్‌, అన్నపూర్ణ, అంకన్న, వనిత, స్వప్నను ఎన్నుకున్నారు.

కాగజ్‌నగర్‌లో ఆర్‌ఆర్‌ఆర్‌ సెంటర్‌ ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

కాగజ్‌నగర్‌టౌన్‌: కాగజ్‌నగర్‌ పట్టణంలోని లారీ చౌరస్తాలో శుక్రవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆర్‌ఆర్‌ఆర్‌ (రెడ్యూస్‌, రీయూజ్‌, రీసైకిల్‌) కేంద్రాన్ని మున్సిపల్‌ చైర్మన్‌ సద్దాం హుస్సేన్‌, కమిషనర్‌ అంజయ్య ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని పేదప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ కౌన్సిలర్లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

'రైతుల ఓఆర్‌సీ మాఫీ చేస్తే ఎమ్మెల్యేకు సన్మానం'

కౌటాల: విద్యుత్‌ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న ఒక్కో రైతుకు రూ.లక్షకుపైనే ఓఆర్‌సీ బిల్లు వస్తుందని సిర్పూర్‌(టి) ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఓఆర్‌సీ మాఫీ చేయిస్తే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కౌటాలలో సన్మానిస్తామని బీజేపీ నాయకుడు పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. పల్లె పల్లెకు పాల్వాయి –గడపగడపకు బీజేపీ పాదయాత్ర శుక్రవారం మండలంలోని తాటిపల్లి, వైగాం, నాగేపల్లి గ్రామాల్లో జరిగింది. ఆయన మాట్లాడుతూ కష్టపడి మిర్చిపంట పండిస్తే పంటను అమ్ముకునేందుకు కూడా ప్రభుత్వం మార్కెట్‌ సౌకర్యం కల్పించలేదన్నారు. నాగేపల్లి యువకులు బీజేపీలో చేరారు. మండలాధ్యక్షుడు వానుపటేల్‌, నాయకులు మల్లయ్య, ఉమామహేష్‌, మధుకర్‌, తిరపతిగౌడ్‌, నానాజీ, చందు, కవిరాజ్‌, విజయ్‌ పాల్గొన్నారు.

నాణ్యత పాటించాలి

ఆసిఫాబాద్‌: నిత్యావసర వస్తువుల్లో నాణ్యత పాటించాలని అదనపు కలెక్టర్‌ రాజేశం అన్నారు. వినియోగదారుల హక్కుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌ శుక్రవారం వినియోగదారుల హక్కుల ఫోరం స్టిక్కర్‌ను అదనపు కలెక్టర్‌కు అందజేశారు. అదనపు కలెక్టర్‌ మాట్లాడుతూ దుకాణదారులు ఎమ్మార్పీ కంటే ఎక్కువగా వసూలు చేసినా, పెట్రోల్‌, డీజిల్‌ కొలతల్లో హెచ్చుతగ్గులున్నా ఫోరంలో ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం కిరణ్‌కుమార్‌ మాట్లాడుతూ జిల్లాలో త్వరలోనే అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఫిర్యాదులు ఉంటే 94912 45100, 90595 10943 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.



స్టిక్కర్‌ అందిస్తున్న కిరణ్‌కుమార్‌

నిత్యాన్నదాన కేంద్రం సందర్శన

కాగజ్‌నగర్‌టౌన్‌: సిర్పూర్‌ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సేవలు అభినందనీయమని ప్రభుత్వ విప్‌, ఎమ్మెల్సీ సుంకరి రాజు అన్నారు. కాగజ్‌నగర్‌ పట్టణంలోని బస్టాండ్‌ ఎదుట ఎమ్మెల్యే కోనప్ప ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. సేవ చేయాలనే ఉద్దేశంతో నిత్యాన్నదాన కేంద్రాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సంకల్పం గొప్పదన్నారు. అనంతరం కేంద్రంలో పేదలకు భోజనం వడ్డించారు. ఆయన వెంట మున్సిపల్‌ వైస్‌చైర్మన్‌ రాచకొండ గిరికుమార్‌, మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ కాసం శ్రీనివాస్‌, ఘనపురం శ్రీనివాస్‌, కోనేరు ట్రస్ట్‌ చైర్మన్‌ కోనేరు వంశీ, ఎమ్మెల్యే కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి, మున్సిపల్‌ కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్‌ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్‌ తదితరులు ఉన్నారు.



కోనప్పతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్సీ రాజు

సిర్పూర్‌ (టి)లో..

సిర్పూర్‌(టి): మండల కేంద్రంలోని నాగమ్మ చెరువులో నూతనంగా నిర్మిస్తున్న గౌతమ బుద్ధుడి విగ్రహ ఏర్పాటు పనులను శుక్రవారం ఎమ్మెల్సీ శంకరి రాజు, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్పలు పరిశీలించారు.